ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
సోమవారం 06-10-2025 పేజీలు : 9

వరంగల్, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డునే మంత్రంగా వాడుకొని ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ మేరకు ప్రతి గ్రామంలో బూతుల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలు అస్త్రంగా వాడుకొని ప్రజలకు చేరువ అయ్యేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ప్రతి గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి రిజర్వేషన్ లను వివరిస్తూ.. పోటీలో ఉండదల్చుకున్న అభ్యర్థుల యొక్క పేర్లు నమోదు చేసుకుంటూ.. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల సమక్షంలో గ్రామాల్లో సమావేశాలు జరుగుతున్నాయి. బోగస్ మాటలతో ఏర్పడిన ప్రభుత్వ పని తీరు ప్రజలకు అర్థం అయ్యిందని రానున్న ఎన్నికల్లో  బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సత్తా చాటెందుకు సిద్ధంగా ఉన్నారని నాయకులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో...

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ మంత్రం

# కాంగ్రెస్ బాకీ కార్డు

- ప్రభుత్వం నెరవేర్చని హామీలే అస్త్రం
- ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ది ప్రయత్నం



### హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్‌లో

## డిబిఎస్ శస్త్ర చికిత్స విజయవంతం



హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) : పారికిన్ సన్ వ్యాధి వణుకుడు వ్యాధి ప్రపంచంలో అత్యంత సాధారణ న్యూరో జనరేటిక్ వ్యాధి ఇది మన దేశంలో ప్రతి లక్ష జనాభాలలో 42%  నుంచి 60% ప్రజలు వ్యాధితో బాధపడుతున్నారని న్యూరాలోజిస్ట్, ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ రూపం బోర్గాని అన్నారు.

మిగతా 9లో...

## చెట్లలో ఇరుక్కున్న విద్యుత్ తీగలు



- ప్రమాదంలో ప్రజల ప్రాణాలు
- గ్రామస్థుల ఆందోళన,
- విద్యుత్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

3 లో..

## వధూవరులను ఆశీర్వదించిన
### మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 5 ప్రజా జ్యోతిః**
మండలంలోని జగన్నాధపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతుల కృష్ణారెడ్డి కూతురు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో ఆదివారం పాల్గొని ఆశీర్వదించిన అనిమిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండలం జగన్నధపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతుల కృష్ణ రెడ్డి కూతురు ఎంగేజ్మెంట్ జరిగింద ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించినరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, డికొండ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలంలో బిఆర్ఎస్ సన్నాహక సమావేశాలు

**ఆత్మకూరు, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**ఆత్మకూరు మండలంలో బిఆర్ఎస్ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తోంది. ఆదివారం ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లె, అక్కంపేట, అగ్రంపాడు, చౌల్లపెల్లి, లింగమడుగుపల్లె, పెద్దాపూర్, కామారం, పెంచికలపేట, నీరుకుళ్ల గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో



పోటీ చేసే పార్టీ అభ్యర్థులను గుర్తిస్తూ, ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ముఖ్య కార్యకర్తలకు సూచిస్తున్నారు. ఈ సమావేశాల్లో ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు పెట్టినా మేమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఏ గ్రామానికి వెళ్లినా కేసీఆర్ సంక్షేమ పథకాలు, ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంతురెడ్డి, ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి గెలిచిన ప్రకాష్ రెడ్డి ఎక్కడ తట్టెడు మట్టిపొయ్యలేదని, మొన్న పోయిన బతుకమ్మ పండక్కి చీరలిస్తా మని ఎగ్గొట్టి నోళ్ళకు ఓటు ఎలా వేస్తామని గ్రామాల్లో ఆడబిడ్డలు మండి పడుతన్నారన్నారు. అందుకే అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మండల సమన్వయకమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొల్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావు ఆయా గ్రామాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించిన మేయర్
### - కీ.శే. కాంతమ్మ పార్థివ దేహానికి నివాళులు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):**
నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ శనివారం పరమపదించారు. విషయం తెలుసుకున్న మేయర్ గుండు సుధారాణి ఆదివారం హన్మకొండలోని ఏంఎల్ఏ స్వగృహంలో కాంతమ్మ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి పూల మాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి కు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆత్మస్థైర్యాన్ని, మనో నిబ్బరాన్ని ఆ భగవంతుడు అందజేయాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా గ్రామంలోఎగర వేయాలి
### బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఇంచార్జ్ సాయి గౌడ్


**రాయపర్తి అక్టోబర్ 5 ప్రజా జ్యోతిః**
రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలనిబి ఆర్ ఎస్ పార్టీ గ్రామ పార్టీ ఇంచార్జ్ సాయి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంలోబీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణహించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి చిలువేరు సాయి గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ మంత్రం 'కాంగ్రెస్ బాకీ కార్డు'
### ప్రభుత్వం నెరవేర్చని హామీలే అస్త్రం





**వరంగల్, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డునే మంత్రంగా వాడుకొని ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ మేరకు ప్రతి గ్రామంలో బూతుల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలు అస్త్రంగా వాడుకొని ప్రజలకు చేరువ అయ్యేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ప్రతి గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి రిజర్వేషన్ లను వివరిస్తూ.. పోటీలో ఉండదల్చుకున్న అభ్యర్థుల యొక్క పేర్లు నమోదు చేసుకుంటూ.. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల సమక్షంలో గ్రామాల్లో సమావేశాలు జరుగుతున్నాయి. బోగస్ మాటలతో ఏర్పడిన ప్రభుత్వ పని తీరు ప్రజలకు అర్థం అయ్యిందని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సత్తా చాటెందుకు సిద్ధంగా ఉన్నారని నాయకులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. బోగస్ 420 హామీలు ఇచ్చి రైతులను, నిరుద్యోగులను ప్రజలను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అంటూ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి అని ప్రజలు కంకణం కట్టుకున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం పక్కా అని ఆశభావం నాయకుల్లో వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం, చేతల ప్రభుత్వం కాదు అని బిఆర్ఎస్ నాయకులు బాకీ కార్డుల ద్వారా ప్రజలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేసి ఓట్లుకు సిద్ధం అవుతున్నారు.





### బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి కాట్రపల్లిలో
## గులాబీ జెండా ఎగర వేయాలి
### ఎంపిటిసి క్లస్టర్ ఇన్చార్జి గజబెల్లి ప్రసాద్



రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థలను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణహించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి గజావెల్లి ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్ల, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ శ్రీనివాస్, కత్తి సోమన్న, కత్తి యాకయ్య, రాంపెల్లి రాజయ్య, చేనబోయిన యాకయ్య, మొర్రి రాజేందర్ శ్రీను, గుమ్మడిరాజు వెంకన్న, బూడిద సోమయ్య, బూడిద శ్రీధర్, బూడిద యాకయ్య, కందుకూరు వెంకన్న, కందుకూరి రవీందర్, ఎండి అబ్బాస్, యాకుబ్బాష అబ్బసాలి, యాదగిరిలి యూత్ నాయకులు శ్రవణ్, అనిల్ రత్తాలు, పరశు రాం తదితరులు పాల్గొన్నారు.

# చెట్లలో ఇరుక్కున్న విద్యుత్ తీగలు ప్రమాదంలో ప్రజల ప్రాణాలు

### గ్రామస్థుల ఆందోళన,విద్యుత్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి





**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 5:**
రేగొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు చెట్ల మధ్య ఇరుక్కుపోయి ప్రమాద పరిస్థితులు నెలకొన్నాయి.రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి గ్రామంలో గ్రామ రహదారుల పక్కన పెరిగిన చెట్లు తీగలను తాకి ఉండటంతో వర్షాకాలం రాగానే ప్రజల భద్రత ప్రశ్నార్థకమవుతోంది.వెలుగును ఇచ్చే విద్యుత్, జాగ్రత్తలేని పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారవచ్చని ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు చూపిస్తున్నాయి.కానీ గ్రామాల్లో పాత తీగలు చెట్ల మధ్యగా సాగిపోతున్నా, సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.తాజాగా తీసిన చిత్రాల్లో స్పష్టంగా కనిపించినట్లుగా, కొన్నిచోట్ల విద్యుత్ తీగలు చెట్ల కొమ్మల మధ్యగా పయనిస్తున్నాయి.గాలివానలు, వర్షాలు లేదా చెట్లు తడిసిన సందర్భాల్లో తీగలు షార్ట్ సర్క్యూట్ అయి స్పార్కులు పడి,చెట్లకు తగిలినవారికి ప్రమాదం సంభవించే అవకాశముంది.రోజూ ఈ రహదారుల మీదుగా పిల్లలు, వృద్ధులు, రైతులు వెళ్తుంటారు. చెట్లకు తగిలిన తీగలు చాలా ప్రమాదకరం.మేము ఇప్పటికే విద్యుత్ శాఖకు పలు సార్లు సమాచారం ఇచ్చాం కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.అధికారులు వెంటనే వచ్చి చెట్ల కొమ్మలను కత్తిరించి లైన్లను సురక్షితంగా మార్చాలి” అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, చెట్లకు తగిలిన తీగలను గుర్తించి కత్తిరించాలి.ముఖ్యంగా వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం అత్యవసరం అని వారు పేర్కొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.“ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక కదిలే విధానం కాకుండా,ముందుగానే చర్యలు తీసుకుంటే ప్రజల ప్రాణాలు రక్షించవచ్చు” అని వారు హెచ్చరించారు.గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తూ,విద్యుత్6 శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని చెట్లలో ఇరుక్కున్న తీగలను తొలగించి, భద్రతా ప్రమాణాలను పాటిస్తే ప్రజల ప్రాణాలు, ఆస్తులు సురక్షితంగా ఉంటాయని తెలిపారు.



## మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు

**ఆత్మకూరు, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**
చిన్న తనంలో తమతో చదువుకొని, కుటుంబాలను పోషించ లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న కుటుంబాలకు, శాశ్వతంగా దూరమైన తోటి మిత్రుల కుటుంబాలను గుర్తించి చిన్న నాటి స్నేహితులు తోచినంత ఆర్థిక సహాయం అందిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలిచారు. జెడ్పీఎస్ఎస్ ఆత్మకూరులో 2005-06 సంవత్సరం లో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు తోటి మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. ఆర్థికంగా వెనుకబడి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను గుర్తించి సాయం చేశారు. గుడేప్పాడు కు చెందిన లావణ్య కుటుంబానికి 10000, శాశ్వతంగా దూరమైన గుడెప్పాడుకు చెందిన బలబద్ర రాకేష్ వారి అమ్మకి 5000 రూపాయలు, పసరుగొండకు చెందిన కోరే శ్రీశైలం వారి అమ్మకి 5000 రూపాయలు ఆర్థిక సాయం, ఆత్మకూరు కి చెందిన చిమ్మని స్వాతి వారి కుటుంబానికి 5000 రూపాయలు, ఆత్మకూరు కి చెందిన ఆరోగ్యం బాగాలేనీ ఆర్ సురేష్ కి 5000 రూపాయలు ఆరోగ్య ఖర్చులకి గాను ఆర్థిక



సహాయం అందించారు.భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టెందుకు ముందుకు వస్తామన్నారు. తమతో చదువుకున్న వారే కాకుండా సమాజంలో ఇబ్బందుల్లో ఉన్న ఎవ్వరినైనా ఆదుకుంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వరుణ్ గౌడ్, దేవేందర్, వినయ్ కుమార్, జ్ఞానేశ్వర్, రామరాజు, నత్తి అనిత, లావణ్య, రమేష్ సురేష్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దామెర ‘రెడ్డి సంక్షేమ సంఘం’ అడహాక్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**దామెర, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**
దామెర గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అడహాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. దామెర మండల కేంద్రంలోని చందుపట్ల, కోట కన్వెన్షన్ హాల్లో దామెర రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆడ్ హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుని, పలు తీర్మాణాలను చేశారు. అదే విధంగా అడ్ హక్ కమిటీ సభ్యులు పోలసాని ఇంద్రారెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, గంగిడి రవీందర్ రెడ్డి, గంగిడి రాజేందర్ రెడ్డి, పోలసాని రాంరెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పోలసాని ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గంలోని ప్రతీ ఒక్కరూ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధితో పాటు రెడ్డి సంక్షేమం కోసం తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పోలసాని ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘంలోని సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరు పల్లి గ్రామంలో 9 అడుగుల కొండచిలువ కలకలం

### అటవీ శాఖ అధికారుల అప్రమత్తత

**ఎల్కతుర్తి అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**
హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గుంటూరు



పల్లి గ్రామంలో ఊరంకి లక్ష్మి సన్నాఫ్ వీరయ్య ధన భయ్యా అరికట్ల కీర్తధనవేణి వీరి ఇంటి వద్ద గల గడ్డివాములో 9 అడుగుల కొండచిలువను గుంటూరు పల్లి గ్రామస్తులు చూసి ఎల్కతుర్తి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు పాములు పట్టి శ్రీధర్ అనే యువకుడ్ని పిలిపించి కొండశిలువను పట్టుకోవడం జరిగింది. వర్షాకాలంలో పాముల సంచారం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వ్యవసాయ బావుల వద్ద కు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ రాజు, గణేష్, తెలియజేశారు.

## హసన్‌పర్తి లో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**హసన్‌పర్తి, అక్టోబర్-05(ప్రజాజ్యోతి):**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్




శతాబ్దివత్సర ఉత్సవాల సందర్భంగా హసన్‌పర్తి నగరంలో ఆదివారం స్వయంసేవకులు అంగరంగ వైభవంగా పథసంచలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహానగర సంపర్క ప్రముఖ్ డాక్టర్ మంద శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. 1925 సంవత్సరంలో విజయదశమి రోజున డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవారు కేవలం ఐదుగురు స్వయంసేవకులతో శాఖను ప్రారంభించారని ఆయన తెలిపారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా 70 వేల గ్రామాలకు సంఘ్ విస్తరించి, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు నిరంతర సేవలు అందిస్తోందని చెప్పారు. స్వయంసేవకుల వ్యక్తిత్వ వికాసంతో సమాజహితం, దేశహితం సాధించడమే సంఘ్ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానం సంపాదించిందని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నగరంలోని స్వయంసేవకులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తరిగొప్పుల ఎంపీటీసీ టికెట్ పై బిఆర్ఎస్ యువ నాయకుడు చింతల జైపాల్ కు ఆశలు

**తరిగొప్పుల అక్టోబర్ 5 ప్రజాజ్యోతి:**



మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు చింతల జైపాల్ బిఆర్ఎస్ పార్టీ తరఫున ఎంపీటీసీ టికెట్‌పై బలమైన ఆశలు వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో చురుకైన కార్యకర్తగా, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తరిగొప్పుల ఎంపీటీసీ%-%1 స్థానానికి బిఆర్ఎస్ పార్టీ నుండి మొత్తం ఏడుగురు అభ్యర్థులు తమ అప్లికేషన్లు సమర్పించారు. వీరిలో పద్దం సారయ్య, యాటెల్లి ఉప్పలయ్య, చింతల జైపాల్, సిరిగిరి కుమార్, దామేరా ప్రభుదాసు, భాస్కర్, సృజన్ కుమార్ ఉన్నారు. వీరిలో చింతల జైపాల్ యువ నాయకుడిగా, ప్రజల్లో చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొందుతున్నారు. యువతతో మమేకమై గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న జైపాల్, పార్టీ కార్యకలాపాల్లో నిరంతరం శ్రద్ధ చూపుతున్నారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ, అవసర సమయాల్లో సహాయం అందించడంలో ముందుంటారు. పార్టీ సీనియర్ నాయకుల సపోర్ట్‌తో పాటు, మిత్ర పార్టీ నేతలతో మంచి పరిచయాలు కలిగి ఉన్న జైపాల్, తరిగొప్పుల ఎంపీటీసీ స్థానానికి బలమైన పోటీదారుడిగా కనిపిస్తున్నారు. గ్రామస్థుల దృష్టి ఇప్పుడు చింతల జైపాల్ వైపు ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన యువ నాయకుడిగా, అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న జైపాల్ మాట్లాడుతూ %-% రాజకీయాల్లో యువత ముందుకు రావాలి. సమాజ మార్పు కోసం, గ్రామాభివృద్ధి కోసం కొత్త ఆలోచనలు, నూతన ఉత్సాహం తీసుకురావడం యువత చేతిలోనే సాధ్యం అని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువులకు ఘన సన్మానం

**తరిగొప్పుల అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో 2003%-%2004 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 22 ఏళ్ల తరువాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు సంతోషంతో మునిగిపోయారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన గురువులకు పూర్వ విద్యార్థులు ఘన సన్మానం చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. గురువులు కూడా తమ శిష్యులు జీవితంలో ఎదుగుతున్న తీరు చూసి ఆనందం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గ్రూప్ ఫోటోలు దిగుతూ మధుర స్మృతులను సజీవం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచెయ్యాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్**

**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలంలోని 14ఎంపీటీసీ ల పరిధిలో ఎంపీటీసీ అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా మండల కేంద్రంతో పాటు తురకల సోమరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పార్టీ అవకాశాలు ఎవరికి ఇచ్చిన అంధరు కలిసికట్టుగా పనిచేసి పర్వతగిరి పరిధిలోని అన్ని ఎంపీటీసీలు గెలిచి ఎంపీపీ, జడ్పిటిసి పీఠం కైవసం చేసుకునే దిశగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజా సంక్షేమం, ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజానాయకుడు కేఆర్ నాగరాజు నాయకత్వంలో ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందే విధంగ కాంగ్రెస్ పార్టీ వీర సైనికులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామాల్లో పనిచేయాలని అన్నారు.





రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించి, కేఆర్ నాగరాజు కి అండగా నిలుస్తూ వర్ధన్నపేట నియోజకవర్గానికి భారీ ఎత్తున నిధులు ఇచ్చి పర్వతగిరి మండలానికి భారీ ఎత్తున నిధులు కేటాయించిన ఎమ్మెల్యే నాగరాజు కి మనందరం అండగా అభివృద్ధిలో భాగస్వాములు కావలి అని అన్నారు. మన అభ్యర్థులను భారీ మెజార్టీతో మండలం తరపున జడ్పిటిసి, ఎంపీపీ అన్ని గెలిపించుకొని ఎమ్మెల్యే కి కానుక ఇవ్వాల్సిందిగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధ్యక్షులు కుసం రామచందర్, గూగుల్ పంతు, వాగ్య నాయక్, జున్ను కనకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ రావు, చౌద రాఘవులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, సొసైటి డైరెక్టర్ గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



**రాయపర్తి, అక్టోబర్ 5 ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోనీ తిరుమలయా పెల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ విస్తృతస్థాయి సమావేశంనిర్వహించారు. సందర్భంగా మాజీ ఎంపీపీ అనిమరెడ్డి మాట్లాడుతూమాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్ననాయకత్వంలో తిర్మలయపల్లి లో గులాబీ జెండా ఎగరవేయడము ఖాయం అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో ఆదివారంబీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థలను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణహించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, గ్రామ పార్టీ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి చిలువేరు సాయి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు దోకుడు దేవేందర్, మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ గుడి యుగేందర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు



**ప్రజాజ్యోతి ఉమ్మడి రేగొండ మండలం అక్టోబర్ 5:**
రేగొండ మండల కేంద్రానికి చెందిన జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ జన్మదిన సందర్భంగా మాజీ వార్డు సభ్యులు,యూత్ నాయకులు మైససురేందర్మర్యపూర్వకంగాకలసిశుభాకాంక్షలు తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ కు కు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు.రేగొండ మండల ప్రజలు, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు జన్మదినంలో తమ సోదరుడు పై ఉన్న ప్రేమ అభిమానాన్ని బాణాసంచాలు పేల్చి కేకులు కట్ చేశారు.. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఎంజాలా అనిల్, ఆస్లామ్, బొద్దుల రాము, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేయాలి

**- నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**
నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్ అధ్యక్షతన ఆదివారం నగరంలోని ఫోర్ట్ రోడ్ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి హాజరైనారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో వరంగల్ జిల్లాకు చెందిన బండారి మహేందర్ ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మరియు బైల గోపి ని రాష్ట్ర సహాయ కోశాధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. వీరు గత కొన్ని సంవత్సరాల నుండి దివ్యాంగులకు ఏ సమస్యలు వచ్చిన వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నారని అందుచే వీరి సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీలోకి తీసుకోవడం జరిగింది అని తెలిపారు. వీరు భవిష్యత్తులో కూడా సంఘ నియమా నిబంధనలను పాటిస్తూ ఎలాంటి అవినీతికి అక్రమాలకు పాల్పడకుండా స్వచ్ఛందంగా ఏమి ఆశించకుండా దివ్యాంగులకు అండగా ఉండి వారి సంక్షేమం కోసం సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కోశాధికారి మండల వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు ఎండి సాదిక్ మొదలగు వారు పాల్గొన్నారు.

# రావూరు గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** మండలంలోని రావూరు గ్రామంలో కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సర్పంచ్ ని ఎన్నుకోవడం జరిగింది. గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు చీకటి ఎల్ల గౌడ్, సర్పంచ్ బండి భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ కొంకాల గౌరయ్య, సార్కొల్ల గౌడ్ గా బండి సతీష్, కార్యదర్శిగా చీకటి సాయిలు, కోశాధిరి గా మోటపోతుల కేదారి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బండి పెద్ద ఎల్లా గౌడ్, చీకటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి రేగొండ మండలంలో గడప గడపకు
# కాంగ్రెస్ బాకీ కార్డులను పంచిన మాజీ జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి




**ప్రజా జ్యోతి ఉమ్మడి రేగొండ మండలం అక్టోబర్ 5:** ఉమ్మడి రేగొండ మండలం కనిపర్తి, నాగుర్లపల్లి గ్రామాలలో గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు లను ఇస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను మనకు రావాల్సిన బాకీ గురించి గట్టిగా అడగాలని,ప్రజల కోసం ప్రధాన ప్రతిపక్ష హోదాలో ప్రజల తరుపున పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ %ఁ% బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను నిండా ముంచుతున్న దళారులు

**- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు**

**- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ - నర్సంపేట వ్యవసాయ మార్కెట్ను సందర్శించిన ఎంసిపిఐ(యు) ప్రతినిధి బృందం**



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న లను మధ్య దళారులు వ్యాపారులు మద్దతు ధర కన్న క్వింటాకు 500 రూపాయల తక్కువ ధర కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసిపిఐ(యు), ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మొక్కజొన్నలను అమ్మకానికి తీసుకువచ్చిన రైతుల ఇబ్బందులను ధరల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరిత్యాలను ఎదుర్కొని మొక్కజొన్నలను పండిస్తే ప్రభుత్వాలు సరైన మార్కెరు సౌకర్యం కల్పించకుండా దళారులకు వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నదని ఈ క్రమంలో కనీస మద్దతు ధర క్వింటా 2400 రూపాయలకు అమ్మాల్సిన మొక్కజొన్నలు 1600 నుంచి 2100 దాటడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలోనే మొదట దిగుబడి వచ్చే వరంగల్ జిల్లాలో ఇంతవరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. అధిక వర్షాలతో దిగుబడి తగ్గి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగానికి పండిన మొక్కజొన్నలకైనా కనీస మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత పాలకులపై లేదా అని ప్రశ్నించారు. అలాగే మార్కెట్లో మొక్కజొన్నలు ఆరబోసుకొని వారాలు గడుస్తున్న కుంటి సాకులతో ధర తగ్గించడానికి కొనుగోలు జరగకపోవడం అన్యాయం అన్నారు. కనీసం మొక్కజొన్నలు డ్రై ని తగ్గించడానికి ఉపయోగించే డ్రైనర్స్ తెప్పించకపోవడం ఎంతవరకు సమంజసం అన్నాడు. ఇప్పటికైనా తక్షణమే రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే కనీస మద్దతు ధర అమలు అయ్యే విధంగా మార్ఫెడ్ నాఫెడ్ లను రంగంలోకి దించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధర కంటే తక్కువ కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతుల మొక్కజొన్నలకు రైతులకు తగిన విధమైన రక్షణ కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. లేకపోతే రైతుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం కలకోట్ల యాదగిరి రాజేందర్ వీరన్న సురేష్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ విజయ బేరి మోగించి గులాబీ జెండా ఎగరడం ఖాయం



**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్థానిక జడ్పీటీసీ,ఎంపీటీసీ, ఎంపీపీల,ఎన్నికల కోసం మండల ముఖ్య నాయకులతో సన్నహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎలక్షన్లో ప్రజలకు రైతుబంధు 15000 అని పింఛన్లు 4000 అని, ప్రతి మహిళకు 2500 ఇస్తామని నిరుద్యోగ భృతి 4000 ఇస్తామని, సంవత్సరంలోపు 2 లక్షల ఉద్యోగులు ఇస్తామని, కౌలు రైతులకు 15000 ఇస్తామని కూలి రైతులకు 12000 ఇస్తామని, ఆటో డ్రైవర్లకు 12000 ఇస్తామని, బతుకమ్మ పండుగకు రెండు పట్టుచీరలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తామని, సంవత్సరంలోపు ఐదు లక్షల ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేస్తామని లేనిపోని బోగస్ హామీలతో ప్రజలను మభ్య పెట్టీ ఓట్లు వేయించుకొని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతారు అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించండి అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను మండలం లోని ప్రతి ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేయాలి అని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులకు తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను చూపించి ఈ హామీలు ఏమి అయ్యాయి అని నిలదీయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ యం.మనోజ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ నునవత్ పంతులు,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ జీతేందర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ యుగేందర్ రావు,జిల్లా రైతు బంధు మాజీ సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు,మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మండల ఉపఅధ్యక్షులు చింతల శ్రీనివాస్,మాజీ చైర్మన్ గంధం బాలరాజు, మాజీ సర్పంచులు, ఏర్పుల శ్రీనివాస్, బానోత్ వెంకన్న,.సీనియర్ నాయకులు దర్నజు దేవేందర్ చారి, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, మండల , బోడ బిక్య,సోషల్ మీడియా నాయకులు బోట్ల భాస్కర్, దబ్బేట నరేష్,చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిటీసీ



**టేకుమట్ల అక్టోబర్ 5 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని రామకృష్ణాపూర్(టి) గ్రామానికి చెందిన బందెల సమ్మక్క అనారోగ్యంతో మరణించినారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని కల్పించి నారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునిగంటి మహేందర్, ఉప సర్పంచ్ నిమ్మల స్వామి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రాంచందర్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, పెసరు ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా ఆర్ఎస్ఎస్ పథసంచలన్

**నర్సంపేట/ప్రజాజ్యోతి:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతిని పురస్కరించుకొని నర్సంపేట నగరంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు నిర్వహించిన పథసంచలన్ (కవాతు) నగరవాసులను విశేషంగా ఆకర్షించింది. నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట, ఖానాపురం మండలాల స్వయంసేవకులు పాల్గొన్నారు. రూట్ మార్చ్ వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కవాతులో ఆర్ఎస్ఎస్ ఘోష్ బృందం (బ్యాండ్ బృందం) వాయిద్యాలను మ్రోగిస్తూ ముందు నడుస్తుండగా మధ్యలో పూలతో అలంకరించిన జీపుపై భరతమాత, డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలతోపాటు భగవద్వజాన్ని (కాషాయ జెండా) ఉంచి వెనక పూర్తి గణవేష(యూనిఫామ్) ధరించిన స్వయంసేవకులు ఒక క్రమ పద్ధతిలో, లయబద్ధంగా కవాతు చేస్తూ నడుస్తున్న తీరు చూపర్లను ఆకట్టుకుంది. దారి పొడవునా స్థానికులు, మహిళలు భగవాద్వజంపై పూలు చల్లుతూ మంగళహారతి పట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నర్సంపేట సంఘచాలక్ మోతే సమ్మీ రెడ్డి, విభాగ్ ప్రచారక్ విఘ్నేశ్వర్ మరియు గణవేషధారి స్వయం సేవకులు తదితరులు పథసంచలనంలో పాల్గొన్నారు.



# ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు

**మల్హర్ అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం కేంద్రం తాడిచెర్ల లో ఆదివారం స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి( కాకా) 96వ జయంతి వేడుకల సందర్భంగా తాడిచెర్ల హనుమాన్ జంక్షన్ లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు. చేశారు అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కాకా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహానేత, ఎంతో మంది నిరుపేదలకు కుడు, గూడు ఆధారం లేని పేద ప్రజలందరికీ ఆ రోజుల్లోనే గుడిసెలు వేయించి నివాసం ఏర్పాటు చేసిన మహా ఘనత స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామిదని పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు,ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బండి రణదీర్, కాకా అభిమానులు, సామాజిక కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బంగారు తెలంగాణ నిర్మాణం లాంటి హామీలు ఎటుపాయే

**- పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ హామీలు ఏమయ్యాయి- కల్లెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్**



**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్ మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రజలకు ఇవ్వాల్సిన బాకీలు చాలానే ఉన్నాయని అన్నారు. మొదటగా దళిత ద్రోహులుగా బిఆర్ఎస్ పార్టీ దళితులను మోసం చేసి అధికారంలోకి వచ్చి దళితులను సీఎం చేస్తానని ఆరోజు కెసిఆర్ అబద్ధం ఆడలేదా అని అన్నారు. దళిత ముఖ్యమంత్రి పదవి అడ్డు చెప్పి దళితులను కాకుండా తానే ముఖ్యమంత్రి అయిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. దళితులకు ఇస్తానన్న మూడెకరాల భూమిని బిఆర్ యస్ పార్టీ పర్వతగిరి మండలంలో ఎంత మందికి ఇచ్చారో బహిరంగ చర్చకు రావాలని కోరారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇంటికి ఒక ఉద్యోగం, నిరుద్యోగ భృతి, బీసీ రిజర్వేషన్లు, ఉచిత ఎరువులు, ప్రతి గ్రామపంచాయతీకి 20 లక్షల రూపాయలు, బంగారు తెలంగాణ నిర్మాణం లాంటి హామీలు ఏమయ్యాయని ఎద్దేవా చేశారు. పదేళ్ళ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు తీరని అన్యాయాలు చేస్తూ నిరుద్యోగులకు అన్యాయాలు చేస్తూ పేదవాడికి సరైన గూడు నీడ లేకుండా లక్ష ఇరవై కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 4 లక్షల 50వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా ఒక్కొక్క వ్యక్తిపై లక్షలకు పైగా అప్పులను చేసిన బిఆర్ఎస్ పార్టీని పర్వతగిరి మండలంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎవరు నమ్మని లేని పరిస్థితి ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి అధికారంలో లేనప్పుడు ఉద్యమ సమయంలో ఉన్న వారి ఆస్తులు ఎంత..? అధికారంలోకి వచ్చాక 10 ఏళ్లు పరిపాలించిన తరువాత ప్రస్తుత వారి ఆస్తుల విలువ ఎంత అనేది వారే ఒకసారి గమనించుకోవాలని అన్నారు. ప్రజలను అప్పులపాలు చేసి వారికి బాకీ కార్డులు పంచుతున్న వారిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్వతగిరి మండలంలో ప్రత్యేకంగా గుర్తిస్తారని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో 50 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని వెనుకకు తీసుకువెళ్లిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ రాబోయే స్థానిక సంస్థ ఎలక్షన్లో స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలను అనుగుణంగా ప్రజలు భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని దీవిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

# బొమ్మగాని సధానందంకు మంత్రి సీతక్క పరామర్శ

**సంగెం,అక్టోబర్05(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు బొమ్మగాని రాములు ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న పంచాయతీరాజ్ శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ఆదివారం రోజున సంగెంకు వచ్చారు.రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గతంలో బొమ్మగాని సదానందంతో పనిచేసిన అనుభవాన్ని మంత్రి సీతక్క గుర్తు చేసుకుని సంతాపం వ్యక్తపరిచి రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మంత్రి సీతక్క వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాదవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మండల సమన్వయ సమితి సభ్యులు కందగట్ల నరహరి,గుమ్మడిహరిబాబు,కిషోర్‌యాదవ్,జగన్నాధాచారి,టీ.పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ తీగల రాజేష్ గౌడ్,ఏఎంసి డైరెక్టర్ అచ్చ నాగారాజు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎం.డి.పాషా,బిసి సెల్ అధ్యక్షుడు గోపతి రవి యాదవ్,మండల



మహిళా నాయకురాళ్లు బండి రాధిక గౌడ్,అప్పలా కవిత,సంధ్య,యూత్ జిల్లా నాయకుడు దండా నరేష్,మండల యూత్‌నాయకులుఆగపాటి రాజు,రామకృష్ణ,శ్రీకర్,సన్ని,మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి అక్టోబర్5:** ఈరోజు ఆదివారము కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో సుద్ధబోయిన ఓం ప్రకాష్ గారి తల్లి కేతమ్మ సంవత్సరీకము కార్యక్రమములో పాల్గొని చిత్ర పటానికి పూలు చల్లి నివాళులు అర్పించినారు ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్,కోలేపాక రాజమ్మ కుటుంబాన్ని, అనంతరం జగ్గయ్య పేట గ్రామంలో పాతపెల్లి రాజయ్య కుటుంబాన్ని, బోయినీ సతీష్ కుటుంబాన్ని, ఇప్పకాయల భూమయ్య తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసిన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు. ఇట్టి కార్యక్రమాలలో ఎమ్మెల్యే గారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి ఆరోవార్డులో సైడ్ డ్రైనేజీ లేక ప్రజలు ఇక్కట్లు ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని న్యాయం చేయాలి

**ఆరోవార్డు కాలనీవాసులు వాహనాదారులు**



**ఎల్కతుర్తి అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో పాత గ్రామపంచాయతీ ప్రధాన రహదారిపై చినుకు పడితే చాలు చెరువులను తల పిస్తోంది వర్షం కురిసినప్పుడల్లా కాలనీలో ఇదే పరిస్థితి నెలకొంటుంది ఇళ్లల్లోకి నీళ్లు వెళ్లినప్పటికీ నానా ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన మరమ్మత్తులు చేయడం లేదు కాలనీలో సైడ్ డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి దోమలు ఈగలు తయారవుతున్నాయి చిన్నపిల్లలు ఎక్కువగా ఉన్న ఈ కాలనీలో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్థానిక ఎంపీడీవో చొరవ తీసుకొని ఆరోవార్డులోన ప్రధాన రహదారిపై నీళ్లు నిలవకుండా సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు వాహనాదారులు కోరుతున్నారు.

# కుక్క కాటుతో బాలుడు మృతి



**పాలకుర్తి అక్టోబర్ 05 / ప్రజా జ్యోతి /** మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన మైదం శ్రీనివాస్ – శ్యామల దంపతులు బ్రతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్ మాదాపూర్ లో నివసిస్తూ న్నారు. గత రెండు నెలల క్రితం చిన్న కుమారుడు మైదం శ్రీ చరణ్ కుక్కకాటుకు గురవడం జరిగింది. రెండు రోజుల నుండి చేరణ్ అస్వస్థతకు గురికాగా హైదరాబాద్ తార్నాక లోని సురక్ష హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా రాబీస్ వ్యాధితో శనివారం రాత్రి చనిపోవడం తో వావిలాల గ్రామంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. పిల్లలు కుక్కల పట్ల ప్రజలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కుక్కల నుండి ప్రజలను కాపాడడానికి కుక్కలను పట్టించే అడవిలో వదిలిపెట్టాలని తెలిపారు.

# దేశ రక్షణలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుండాలి

**కుటుంబ ప్రబోధన్ విభాగ్ సంయోజక్ లక్ష్మణ సుధాకర్**





**ఆత్మకూరు, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** దేశ రక్షణలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుండాలని కుటుంబ ప్రబోధన్ విభాగ్ సంయోజక్ లక్ష్మణ సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోనీ పురవీధులలో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆత్మకూరు ఖండ పథ సంచలన్ కార్యక్రమం వైభవంగా జరిగింది. స్వయం సేవకులకు గ్రామంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మణ సుధాకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగి 100 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని ఈ ఉత్సవాలు భాగంగా పథ సంచలన్ నిర్వహించుకోవడం సంతోషదాయకం అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ సంఘం చెప్పిన విధంగా సామాజిక సమరసతను పాటించాలని అలాగే పౌర విధులను బాధ్యతగా అనుసరించాలని అన్నారు. భారతీయ కుటుంబ విలువలు గొప్పవని ప్రతి ఒక్కరూ కుటుంబ విలువలను కాపాడాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి చోట మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ సంఘటితం కోసం ప్రతి గ్రామంలో శాఖ నడపాలని అన్నారు. శాఖలో నడపడం ద్వారానే అనుకున్న లక్ష్యాన్ని చేరుతామని అన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఖండ కార్యవాహ కందకట్ల విజయ్ కుమార్, జిల్లా సహకార్యవాహ ఉప్పునూతుల శంకర్, చంద్రమౌళి, అంశాలు, శ్రావణ్, రాజేష్, ప్రదీప్, రాజు, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, శివ ప్రసాద్ , కపిల్, రంజిత్,సాయి సేన్ తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ పిల్లల జనరల్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్తన్న.



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి ,అక్టోబర్ 05** .ఆదివారము రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లో నూతనముగా ఏర్పాటు చేసిన హాస్పిటల్ డాక్టర్ గోపీచంద్ ,డాక్టర్ స్పందన ల యొక్క స్టార్ పిల్లల జనరల్ ఆసుపత్రిని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల రాజేందర్ పటేల్ అప్పం కిషన్ శేఖర్ నాని తదితరులు పాల్గొన్నారు.

## వైభవలక్ష్మి షాపింగ్ మాల్ లక్కీడ్రా

**- విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన ఎంపీ కడియం కావ్య**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** దసరా పండుగను పురస్కరించుకొని వరంగల్ జెపిఎన్ రోడ్డులో ఉన్న వైభవలక్ష్మి షాపింగ్ మాల్ నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో విజేతలను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి విజేత రెడ్డిపాలెంకు చెందిన జి ప్రియాంక కూపన్ నంబర్ జే 250 గల వారికి ఒక కిలో వెండి బహుమతి గెలుచుకున్నారు. రెండవ బహుమతి విజేత కాశీబుగ్గకు చెందిన జి రోషిణి, కూపన్ నంబర్ బి 373, టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, దసరా పండుగ శుభ సందర్భంలో ప్రజలకు ఆనందాన్ని పంచేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కస్టమర్ల విశ్వాసం మాల్ విజయానికి మూలకారణమని అభినందనలు తెలిపారు. విజేతలకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కార్యక్రమంలో వైభవలక్ష్మి షాపింగ్ మాల్ డైరెక్టర్లు, ప్రదీప్, హరీష్, రిషిత, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు భవనంపై నుండి జారిపడి వ్యక్తి మృతి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టర్ కార్యాలయంలో ఇనుప పైపులు మోయడానికని కూలికి వెళ్లిన వెంకటాపూర్ గ్రామానికి చెందిన సిరిపెల్లి రాజయ్య (42)అనే వ్యక్తి మృతి చెందాడు.ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. నూతనంగా నిర్మిస్తున్న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంపైన పనిచేస్తూ జారి తను మోస్తున్న పైపు మీద పడి మృతి చెందడం జరిగిందని తెలిపారు.మృతుని భార్య సిరిపెల్లి సుమలత తన భర్త రాజయ్య ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడని ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామ జరిపించి మృతుని శవాన్ని వారి బంధువులకు అప్పగించడం జరిగిందని ములుగు ఎస్సై వెంకటేశ్వర రావు పేర్కొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొడకండ్ల అక్టోబర్ 05, (ప్రజాజ్యోతి):**-కొడకండ్ల మండలంలోని



మొండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా గతంలో సేవలందించిన ప్రధానోపాధ్యాయులు యాకూబ్ పాషా ఉపాధ్యాయులు ఉపేందర్ రావు చిత్ర ఆనంద్ దేవ వెంకన్న నగేష్ గోపి కిషన్ శ్రీనివాస్ విద్యాసాగర్ లను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా అత్యంత ఆత్మీయతతో రెండు దశాబ్దాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు పనిచేస్తున్నప్పటికీ స్నేహమే సలాం చేసేలా ఆనాటి మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి డాక్టర్ భాస్కర్ పవర్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని, తల్లిదండ్రులు ఈ సృష్టిని పరిచయం చేపిస్తే గురువులు సమాజాన్ని పరిచయం చేస్తూ విద్యాబుద్ధులు నేర్పిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగానని దాదాపుగా 250 పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకున్నానని అన్నారు. మిగతా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు మురిసిపోతూ ఆనందం వ్యక్తం చేస్తూ ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య రెడ్డి నర్సింహా రేణుక ఉపేంద్ర ఉమారాణి ఉమా అమరావతి జాంబ గిరి మోహన్ వీరాస్వామి నరేష్ శ్యాం ప్రసాద్ హేమలత సరిత వాణి సిద్దు చందర్ రాజు రమేష్ శ్రీను నెహ్రూ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు, ఆంజనేయ స్వామి దేవాలయంలో భూపాలపల్లి సిఐ పూజలు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 05:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు, శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు, జూలపల్లి నాగరాజు లు సిఐని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శాలువాలు పూలమాలలతోఘనంగాసన్మానించిఆశీర్వచనాలుతీర్థప్రసాదాలను అందజేశారు.



## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని పరామర్శించిన

**భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 05:** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ మృతి చెందిగా ఆదివారం హనుమకొండ లోని ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి నివాసానికి సీఎం సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి , కె ఆర్ నాగరాజు డిసిసి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి దొంతి కాంతమ్మ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వర్ రావు, టిపిసిసి జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## వెంకటేష్ దశదిన కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 05:** చాతారాజు పల్లిలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన యువకుడు పశుల వెంకటేష్ దశదిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ సర్పంచ్ చాతారాజు స్వప్న శ్రీధర్ రావు మాజీ ఉపసర్పంచ్ మహ్మద్ రుకియా అస్లాం పాషా మంకు జగన్మోహన్ రావు జన్ని నవీన్ పాల్గొని వారి తల్లిదండ్రులు పసుల శంకరయ్య భద్రమ్మ ను ఓదార్చి కొంత ఆర్థిక సహాయం అందజేశారు.

మీకు మేము అండగా ఉంటామని తెలిపారు వారి వెంట జంపయ్య పవన్ రవి రమేష్ సాంబయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బీజేపీ నేతల ఆర్థిక సహాయం

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 05:** గణపురం మండలంలో పలువురు మృతుల కుటుంబాలను ఆదివారం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో పరామర్శించారు.ఇటీవల గణపురం మండల కేంద్రానికి చెందిన దొంతు రమేష్, ధర్మరావు పేట గ్రామానికి చెందిన బొల్లం బిక్షపతి చెల్పూర్ గ్రామానికి చెందిన బిరెల్లి సమ్మక్క కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికీ ఆర్థిక సాయం తో పాటు బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అరుణ మండల ఉపాధ్యక్షులు



డాకూరి కృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షులు రేపాక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


## సంగెం నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ పార్టీ నాయకులు

**-పూలబొకే ఇచ్చి శాలువతో సన్మానించిన మండల అధ్యక్షుడు డీ.చంద్రమౌళి(సి.ఎం)బృందం..**



**సంగెం,అక్టోబర్05(ప్రజాజ్యోతి):** మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై వంశీకృష్ణ ను ఆదివారం రోజున బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పూలబొకే ఇచ్చి శాలువతో సన్మానం చేశారు.ఎస్సైని కలిసిన వారిలో మైనార్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా,కిసాన్ మూర్చ మాజీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి,జిల్లా కార్యదర్శి మొల్గురి శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు వద్దే దేవేందర్ రెడ్డి,నరహరి సమ్మిరెడ్డి,రంగరాజు కృష్ణ,బోగ కోటేశ్వర్,దాసరి కుమారస్వామి,బండ్లోజు నరసయ్య,నంద్యాలసతీష్,రెడ్డబోయిన సారమ్మ,రాజావీరు,దోమల రవి, సతీష్,భోగి సంపత్,నాలం చంద్రశేఖర్ గౌడ్,అనుముల రాజు,ననవాన రాంబాబు,అల్లంకుమారస్వామి,బెజ్జంకి సురేందర్,బెజ్జంకి వీరస్వామి,ఇమ్మడి బాబు,బెజ్జంకి రాజు,తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిజెపి నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 05:**
గణపురం మండలం కేంద్రంలోని పసునూటి సౌమ్య శంకర్ ల కుమార్తె అక్షయ నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుక కార్యక్రమానికి హాజరై బిజెపి నాయకులు చిన్నారి అక్షయను ఆదివారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గణపురం మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు మండల ఉపాధ్యక్షులు డాకూరి కృష్ణారెడ్డి బూత్ అధ్యక్షులు రేపాక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యాభై వేల నగదు, తులం బంగారు ఆభరణాలు చోరీ

**- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..**



**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రం అల్లూరి కాలని మార్కెట్ యార్డ్ రోడ్డు మంచి నీటి ట్యాంకు పక్కనే ఉన్న చెనమల్ల నర్సయ్య తండ్రి మల్లయ్య (57) హమాలి పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా 3 రోజుల పాటు అత్తగారి ఇంటికి తొర్రూర్ కి ఇంటిల్లిపాది వెళ్లారు. తిరిగి ఆదివారం ఉదయం పర్వతగిరి ఇంటికి వచ్చి చూసేసరికి గుర్తు తెలియని దుండగులు తాళాన్ని కోసి గుర్తుతెలియని దొంగలు ఇంటిలోకి ప్రవేశించి బీరువా తలుపులు పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదు 50 వేలు, రెండు జతల కమ్మలు (ఒక తులం)మొత్తం కలిపి లక్ష రూపాయల విలువ గలవి దొంగిలించారు అని పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా, దరఖాస్తు పై పర్వతగిరి ఎస్ ఐ ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## బీసీ రిజర్వేషన్ స్థానాల్లో అసలైన బీసీలకే టికెట్లు కేటాయించాలి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 5(ప్రజా జ్యోతి):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ స్థానాల్లో అసలైన బీసీలకే టికెట్లు కేటాయించాలని పలువురు బీసీ సంఘాల నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ కు వినతి పత్రం అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కొందరు బీసీ కులం కానీ వారు బీసీలుగా చలామణి అవుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారని ఈసందర్భంగా అక్బర్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లారు. అసలైన బిసి కులాలను గుర్తించి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని బి సి సంఘాల నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ను కోరారు. ఈ కార్యక్రమం లో బిసి సంఘాల నాయకులు తడుకల జగదీష్, కడార్ల నాగరాజు, దాగం సంతోష్,తన్నీరు రాఘవేంద్ర, పూసల హరీష్, జుకంటి పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మాపురం మాజీ సర్పంచ్ మాదినేని రాంరెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సంగెం,అక్టోబర్05(ప్రజాజ్యోతి):**
మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాదినేని రాంరెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకోగా ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చోళ్లేటి మాదవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,ఏఎంసి డైరెక్టర్ అచ్చ నాగరాజు,నియోజకవర్గ అధికార ప్రతినిధి రమేష్ గౌడ్,టీ.పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ తీగల రాజేష్,మండల జిల్లా నాయకులు కందగట్ల నరహరి,గుమ్మడి హరిబాబు,కిషోర్ యాదవ్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ పాషా,బిసి సెల్ అధ్యక్షుడు గొపతి రవి యాదవ్,తిమ్మాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దబ్బేట సారంగం,యూత్ అధ్యక్షుడు ఉడుత అనిల్,ఉపాధ్యక్షుడు దబ్బేట రాజు,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-మన ఏ జెండా నియోజకవర్గ అభివృద్ధి**

**-స్థానిక సంస్థల్లో మోసం చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు ఎమ్మెల్యే కడియం**

**రఘునాథపల్లి, అక్టోబర్ 5( ప్రజాజ్యోతి ):**
కడియం శ్రీహరి మాట్లాడుతూ స్థానిక సంస్థలలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని ఎంతటి వారైనా సరే ఉపేక్షించే లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటుగా కార్యకర్తలను హెచ్చరించారు. ఆదివారం యశ్వంతపూర్ సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్దేశించిన వ్యక్తులను స్థానిక నాయకులు గెలిపించి తీరాలని ఎవరైనా స్థానిక మనస్పర్ధలను దృష్టిలో పెట్టుకొని పార్టీ నిర్దేశించిన వ్యక్తులను ప్రయత్నిస్తే వారు కడియం శ్రీహరి దృష్టిలో ఉంటారని ఘాటుగా హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారి కాంగ్రెస్ పార్టీ కోసం అధిష్ఠానంతో కొట్లాడి నియోజకవర్గానికి రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే తేననటువంటి సుమారు 1000 కోట్ల నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, ముఖ్య అతిథి వరంగల్ ఎంపీ కడియం కావ్య, జనగామ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వంశీ చందర్ రెడ్డి, బొల్లం అజయ్ మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.




## గుండెపోటు తో మృతిచెందిన హమాలీ కార్మికుడు వాకిటి రాజు

**- వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.**

**- మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ కులస్తులు**



**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన హమాలీ కార్మికుడు వాకిటి రాజు ముదిరాజ్ గుండెపోటుతో మృతి చెందారు. వరంగల్ జిల్లా మెపా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, గౌరబోయిన అశోక్ ముదిరాజ్ ల ద్వారా సమాచారం అందుకున్న మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ఏనుగల్లు గ్రామ ముదిరాజ్ పెద్దలు చెట్టబోయిన రాములు, నర్ర సూరయ్య, సొసైటీ అధ్యక్షులు తోట రాములు, ఉపాధ్యక్షులు మొద్దు సత్యం ముదిరాజ్ లతో పాటు కుల సభ్యుల ఆధ్వర్యంలో వాకిటి రాజు ముదిరాజ్ మృతదేహానికి పూలమాలలు వేసి, జోహార్ వాకిటి రాజు ముదిరాజ్! అమర్ రహే వాకిటి రాజు ముదిరాజ్!! అంటూ నివాళులు అర్పించి, వాకిటి రాజు ఇద్దరు కుమార్తెలను, కుమారున్ని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఏనుగల్లు గ్రామ ముదిరాజ్ సంఘ భవనంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు కష్టసుఖాల్లో, ఆపదలో ఉన్నప్పుడు అందరూ కలిసి కట్టుగా ఉండాలని,విద్య ఉద్యోగ సాధికారత కోసం కృషి చేస్తున్న మెపా బాటలో అందరూ నడవాలని, ప్రభుత్వం వాకిటి రాజు ముదిరాజ్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు రొడ్డ కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, మెపా జిల్లా నాయకులు గౌరబోయిన అశోక్,సారంగం, రవి, రాకేష్, ఏనుగల్లు కులపెద్దమనిషి చెట్టబోయిన రాములు ముదిరాజ్,నర్ర సూరయ్య,సొసైటీ అధ్యక్షులు తోట రాములు,ఉపాధ్యక్షులు మొద్దు సత్యం, సభ్యులు మొద్దు సుధాకర్,వాకిటి యాదగిరి,వాకిటి సుధాకర్, చెట్టబోయిన వెంకన్న, నర్ర చంద్ర మౌళి, నర్ర లక్ష్మణ్,నూనె సారంగం,గుండా రాకేష్, ధోని సంపత్, ధోని దేవేందర్,తోట కుమారస్వామి,తోట యాకయ్య,వాకిటి రవి, బిక్షపతి,మారబోయిన రవి,ధోని నరేందర్,వాకిటి సూరయ్య,వాకిటి రమేష్,తోట వీర శేఖర్,హేమ రాజా శేఖర్,వాకిటి నాగరాజు,అనిల్, వాకిటి ప్రదీప్,గుండా హరీష్,రవి,కీసరి రవి, దొని మహేందర్, రంజిత్ ముదిరాజ్ లు పాల్గొన్నారు..

# కులాలు ఆహేతుకం మతాలు నిషేధం

## ఇంటింటికి భగవద్గీత పై ప్రచారం నిర్వహిస్తున్న హుజురాబాద్ కమిటీ సభ్యులు



**నడికూడ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాలపై ప్రచారం నిర్వహించినట్లు కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకమని మతాలు నిషేధమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన వివరించారు. అంతేకాకుండా త్రైత సిద్ధాంత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానంను తెలియజేస్తుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కర్మయోగం విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని ఆయన చెప్పారు. మానవ శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజించబడి ఉన్నాయని జీవాత్మ, ఆత్మ,పరమాత్మల,గురించితెలుసుకోవడమేత్రైతసిద్ధాంతమనితెలియజేశారు. భగవద్గీతలోకర్మయోగం,బ్రహ్మయోగం,భక్తియోగం,అనేవి దైవ ధర్మాలని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తినిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు. సతీష్ చారి, రమేష్ చారి,తిరుపతి చారి, రాంబాబు, కుమారస్వామి, గోపికృష్ణ, రాహుల్ చారి, శ్రావణ్ చారి, బిజేష్ రావు,అభిరామ్ చారి,సంతోష్ రావు, సరిత,ఆశ్రిత,దివ్య, ప్రియాంక,అద్వితీయ,దైవ జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో డిబిఎస్ శస్త్ర చికిత్స విజయవంతం





**హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :**
పారికిన్ సన్ వ్యాధి వణుకుడు వ్యాధి ప్రపంచంలో అత్యంత సాధారణ న్యూరో జనరేటిక్ వ్యాధి ఇది మన దేశంలో ప్రతి లక్ష జనాభాలలో 42% నుంచి 60% ప్రజలు వ్యాధితో బాధపడుతున్నారని నూరాలోజిస్ట్, ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ రూపం బోర్గొని అన్నారు. ఆదివారం హనుమకొండ నక్కల గుట్ట లోని యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లో వారు మాట్లాడుతూ పారీ కిన్ సన్ వ్యాధి హుజురాబాద్ చెందిన అశోక్ రెడ్డి సుమారు మూడు సంవత్సరాల క్రీతం, కాజిపేట కు చెందిన సంగీత సంవత్సరంన్నార క్రీతం వ్యాధి రావడంతో హైదరాబాద్ హై - టెక్ సిటీ యశోదహాస్పిటల్ లోని చేరగా మా యొక్క వైద్య బృందం తో డీప్ బ్రెయిన్ స్టిమ్యూలేషన్ (డి బి ఎస్) శస్త్ర చికిత్స ను విజయ వంతం చేశామని తెలిపారు. ఇప్పుడు పేషేంట్ లు ఆరోగ్యం గా ఉన్నారని అన్నారు. డి బి ఎస్ యొక్క పాత్ర జబ్బు బిపి షుగర్ వ్యాధి లాగా జీవితాంతం ఉంటుందని ఈ వ్యాధి లక్షణాలు ప్రతి సంవత్సరం పెరుగుతుందని తెలిపారు. మొదట మూడు లేదా నాలుగు సంవత్సరాల వరకు మందులతో ఫలితం కనబడుతుందని తర్వాత మందల ప్రభావం క్షణిస్తుందన్నారు. ఈ సమయంలో యూ ఎస్ ఎఫ్ డి ఏ,డీజీసీఐ ప్రమాణం ద్వారా పొందిన ఏకైక చికిత్స ఈ డిబిఎస్( డూప్ బ్రెయిన్ స్టేములేషన్ )తో ఈ వ్యాధి లక్షణాలను సమర్ధమంతా తగ్గించవచ్చని తెలిపారు. డిబిఎస్ 30 సంవత్సరాల పాటు ఉపయోగించబడిందని,జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో అద్భుతమైన ఫలితాలు చూపించిందన్నారు. ఇది మెదడులో నిర్దిష్ట భాగంలో ఎలక్ట్రోడ్ అమర్చడం, వాటిని ఛాతి లోని చిన్న పరికరానికి కనెక్ట్ చేయడం ద్వారా చేసే ఇది ప్రక్రియ అని అన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లోని గత 30 సంవత్సరాలుగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4000 పడకలు కలిగి హైటెక్ సిటీ, సోమాజిగూడ, మలక్ పేట, సికింద్రాబాద్ లలో అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అరుదైన, సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లమాత్మక సాంకేతిక ద్వారా చికిత్సలను అందిస్తుందన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద విద్యా సదుపాయాలతో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాదులోని 4వేల పడకల సావర్థంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో విస్తరించి ఉందని సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో లో న్యూరో సర్జన్, క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ అలుగోలు రాజేష్, రిజిస్టార్ డాక్టర్ ప్రసాద్,సాయి వెంకట్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌ను అభినందించిన పాలకుర్తి తిరుపతి



**పరకాల అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)**
పరకాల పట్టణానికి చెందిన పాలకుర్తి కాశయ్య (రిటైర్డ్ పోలీస్ అధికారి) కుమారుడు సందీపు నిజామాబాద్ డిప్యూటీ కలెక్టర్గా నియామకం కావడంతో ఆయనను బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందించారు. తన సోదరుడు పాలకుర్తి సందీపు బాబాయ్ కాశయ్య స్ఫూర్తితో వ్యవసాయ శాఖ వ్యవసాయక అధికారిగా పనిచేస్తూనే గ్రూపు 1 పరీక్ష రాసి గ్రూపు వన్ లో 80 శాతం మార్కులు సాధించి డిప్యూటీ కలెక్టర్గా నియామకం కావడం ఎంతో గర్వంగా పాలకుర్తి తిరుపతి అన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా పేరు సంపాదించినందుకు చెప్పలేనంత సంతోషంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో సందీప్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలు



**పరకాల అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :**
భారతీయ జనతా పార్టీ పరకాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణంలోని స్థానిక సరస్వతి శిశు మందిరి నుండి నిర్వహించిన పరకాల ఖండ సంచలనం పురవీధుల మీదుగా ఖండ స్వయం సేవకులు సుమారు 300కు పైగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి పాటలతో, ప్రజలు దేశభక్తి నినాదాలతో, మహిళలు మంగళహారతులతో, స్వయం సేవకుల కాషాయ ధ్వజంపై పూలు చల్లారు. అదేవిధంగా వివిధ సేవా సంస్థల ప్రతినిధులు, బజరంగ్, దళ్ ,వి హిప్ సభ్యులు, విద్యార్థులు ,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్వయంసేవ సంఘం పరకాల ఖండ సంఘ చాలక్ కార్యవాహాలు సాదు సర్వేశం , శ్రీకాంత్ లు స్వయం సేవ సంఘ పట్టిసత గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రచారక్ చెదురువెల్లి విష్ణు జి ,వి బాగు కార్యవాహ గద్దె రమేష్ జి ,ప్రవీణ్ ,మహేందర్ ,శ్రీనివాస్ ,సుధాకర్ ,రవి ,ఓంకార్ ,సందీప్ ,గురు ప్రసాద్ ,కానుగుల గోపి ,తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

## జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు జెడ్పిటిసి ,ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికను అధిష్టానం నిర్ణయిస్తుందని పార్టీ నిర్దేశిక నియమాల కి లోబడి ప్రతి కార్యకర్త పనిచేయాలని క్రమశిక్షణతో పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మనం చేసే పనులతో పాటు చేయబోయే పనులను ప్రజలకు చెప్పి ఓటు అడగడానికి సంసిద్ధులు కావాలని కార్యకర్తల సమావేశంలో తోట ఆగయ్య జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను సేకరించినట్టు మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు సతీమణి చీటీ రజిత, గొల్లపెల్లి మాజీ సర్పంచ్ సరోజ పాశం దేవా రెడ్డి ,ఎల్లారెడ్డిపేట మండల సింగిల్ విండో చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి సతీమణి లహరి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి నరసింహారెడ్డి సతీమణి పద్మ ,బొప్పాపూర్ మాజీ ఎంపీటీసీ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ,సతీమణి పేర్లను జెడ్పిటిసి ,టిఆర్ఎస్ టికెట్ కు పేర్లు నమోదు చేసుకున్నారు. వారి పేర్లను అధిష్టానం పరిశీలించి నిర్ణయిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వరస కృష్ణ హరి ,జిల్లా అధికార ప్రతినిధి అందే సుభాష్, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక ,ఎడ్ల సందీప్ ,కొండ రమేష్ గౌడ్ ,డాక్టర్ అంజనేయులు గౌడ్ ,చెస్ డైరెక్టర్ మల్లారెడ్డి, బండ లింగంపల్లి మాజీ సర్పంచ్ బాలరాజ్ నర్సాగౌడ్ , భూక్య శంకర్ నాయక్ ,జబ్బార్ కార్యకర్తలు పాల్గొన్నారు.